"నేను అందంగా కనిపిస్తున్నానా?"

జలంధర భర్త సీరియస్‌గా చదువుతున్న పుస్తకంలోంచి తలెత్తి చూశాడు భార్యను. ఎడం చేత్తో కళ్ళద్దాలను తీసి కళ్ళు తుడుచుకుని మళ్ళీ చూశాడు భార్యని.

"చాలా బాగున్నావ్!" చిన్నగా నవ్వాడు చైతన్య.

"కొత్త డ్రెస్సా?" అడిగాడు జలంధర కట్టుకున్న బట్టలని తేరిపార చూస్తూ. పంజాబీ డ్రస్‌పై వేసుకున్న ఓణీలాంటి దాన్ని సరిచేసుకుంటూ, "ఊ... నిన్న చర్మాన్‌కి వెళ్ళాను... బాగా అనిపించి తీసుకున్నాను" అంది. "ఈ నెల మన ఆర్థిక పరిస్థితి నీ బట్టలకు తట్టుకుంటుందా?" చాలా ప్రశాంతంగా అడిగాడు చైతన్య.

జలంధర తట్టుకోగలదు అన్నట్లుగా చూసింది భర్తని. చైతన్య సిటీలో ఓ హైస్కూలులో టీచర్. వచ్చే రెండువేల జీతం నెలరోజుల వెచ్చాలకి పోను వందో, రెండొందలో మిగులుతుంది. చాలా పకడ్బందీగా ఖర్చుపెట్టేరకం చైతన్యది. జలంధర అందుకు కొంచెం భిన్నం.

సిటీ వాతావరణానికి తగ్గట్టు తామూ ఫాషనబుల్‌గా ఉండాలని ఉవ్విళ్ళూరుతుంది జలంధర. భర్త ఉద్యోగం, అతడి జీతం గురించి ఆలోచనే చేయదు. జలంధర నేచర్ అర్థం చేసుకున్న చైతన్య పై సంపాదన కోసం రాయడం అలవాటు చేసుకొన్నాడు. పత్రికలకి ఆర్టికల్స్ రాయడం, అడపాదడపా కథలు రాయడం వల్ల నెలకు నాలుగైదు వందలైనా వస్తాయి. భార్యకు తెలియకుండా నెలకి రెండొందలు బ్యాంకులో జమచేస్తాడు.

"బయటికెక్కడికైనా వెళుతున్నావా?" భార్య చంకలో బ్యాగు కనబడి అడిగాడు.

"ఆ అదే చెప్పాలని వచ్చాను. సాయంత్రం మేరీ పార్టీ ఇస్తోంది. మేరీ తెలుసుగా నా హైస్కూల్ క్లాస్‌మేట్!" అంది హుషారుగా.

"బ్యాంకులో పనిచేసే అమ్మాయే కదూ?" కళ్ళజోడు తగిలించుకుంటూ అన్నాడు.

"ఆ... ఆ అమ్మాయే! ఈ రోజు దాని మ్యారేజి డే!"

"ఓహ్! అలాగా! వెళ్ళు. మళ్ళీ వచ్చే సరికి ఎంత టైమవుతుంది?"

"లేట్ కానీయనులెండి! పిల్లలిద్దరికీ భోజనాలు పెట్టేశాను. వాళ్ళు చదువుకొని పడుకుంటారు. మీ చదువుకు డిస్టర్బెన్స్ ఉండదు!" చైతన్య భార్య మాటలకి చిన్నగా నవ్వి" అలాగే! అన్నాడు.

హైహీల్స్ టకటకలాడించుకుంటూ జలంధర వెళ్ళిపోయింది. అప్రయత్నంగా చైతన్య చేతులు కళ్ళద్దాల మీదికి వెళ్ళాయి. అద్దాలు టేబిల్ మీద పెడుతూ గత స్మృతుల్లోకి వెళ్ళిపోయాడు.

★ ★ ★

అందం, చలాకీతనం మూర్తీభవించి వున్నాయి జలంధరలో. పదహారేళ్ళున్నాయేమో! వయసు మహత్యం కాబోలు లేడిలా చలాకీగా పెళ్ళి సందిట్లో అంతా తానే అయి తిరుగుతుంటే చైతన్య మురిసిపోయాడు ఆమెను చూసి.

ఆ అమ్మాయితో ఓ సారి మాట్లాడితే బావుండు! అనుకున్నాడు. అయినా పేరూ, ఊరూ తెలియదు. ఎలా, ఏమని మాట్లాడాలి? అన్న సంశయం మనసుని పీకుతూ వుంటే నారద మహర్షిలా వచ్చాడు చందూ

"ఒరేయ్! నీవెప్పుడొచ్చావురా?" అంటూ భుజం మీద చరుస్తూ పక్కనే కూర్చున్నాడు.

"అరె! చందూ! నీవు... ఇక్కడ...!" అంటూ ఆశ్చర్యపోయాడు చైతన్య.

"ఏం ఆశ్చర్యంగా వుందా? ఆ పెళ్ళి కొడుకెవరనుకున్నావ్? మా పెదనాన్న కొడుకు. నేను ఉండకుంటే ఎలా కుదురుతుంది?" అని చందూ చెబుతుంటే చైతన్యకి లేడిలా చలాకీగా తిరిగే అమ్మాయి మనసులో ఓ క్షణం మెదిలి పెదవులపై చిరునవ్వు ప్రత్యక్షమయింది.

"అలా చెప్పవేం మరి? మీకు చాలా దగ్గరి వాళ్ళ పెళ్ళన్న మాట!" అని ఆ అమ్మాయి ఎలా అడగాలో తెలియక తికమక పడిపోతుంటే చందూ.

"ఏమిట్రా చైతూ. అలా వుండిపోయావ్ మవునంగా?" "ఆ... ఏం లేదు..." అంటుంటే అప్పుడే బయటికి వచ్చింది ఆ అమ్మాయి ఇంట్లోంచి.

"చందూ! ఇక్కడున్నావా? నీ కోసం ఇల్లంతా వెదుకుతున్నాను. ఇలారా నీతో పనుంది!" అంటూ వాళ్ళ దగ్గరగా వచ్చిందా అమ్మాయి.

ఆమె దగ్గరికి వస్తుంటే చైతన్య హృదయం ఓ వైపు భయంతో మరోవైపు ఆనందంతో తొణకిసలాడింది. రెప్పలార్పకుండా ఆ అమ్మాయినే చూస్తూ ఉండిపోయాడు చైతన్య.

"అలాగ! వస్తున్నాను" అంటూ లేస్తూ చైతన్య వైపు తిరిగి "ఒరేయ్ చైతూ! మళ్ళీ వస్తానురా! ఆ బైదిబై ఈ అమ్మాయి నాకు చెల్లెలు. జలంధర!" అంటూ పరిచయం చేశాడు.

తడబడుతూ లేచాడు చైతన్య.

"ఇతను చైతన్య! మా కాలేజీమేట్. మొత్తం కాలేజీలో ఫస్టు క్లాస్ స్టూడెంట్!" అంటూ జలంధరకు పరిచయం చేశాడు చందూ.

"నమస్తే!" అంది చేతులెత్తి జలంధర.

సంతోషంతో పొంగిపోయాడు చైతన్య. కరిగిపోతుందేమో అనుకున్న కల నిజమయ్యే సరికి తట్టుకోలేకపోయాడు.

జలంధర! వెరీ నైస్ నేమ్!

"వెరీ నైస్ టు మీట్ యూ!" అంటూ ప్రతి నమస్కారం చేశాడు చైతన్య.

"మళ్ళీ కలుద్దాం! పదరా!" అంటూ చందూని తీసుకొని వెళ్ళిపోతుంటే తన శరీరంలోంచి ఏదో భాగం తననుండి విడిపోతున్నట్లుగా ఫీలయ్యాడు చైతన్య.

★ ★ ★

కొండవాగు పరవళ్ళులా గలగలా మాట్లాడుతోంది జలంధర. పల్లెపూల గుత్తులు కదిలినట్లుంటుంది ఆమె నవ్వితే!

"మీరు ఎదురుగా వుంటే ముక్కు మూసుకుని తపస్సు చేసే ఏ రుషి పుంగవుడైనా తపస్సు మాని మీ మాటలకు జవాబులియ్యాల్సిందే! మూగవాడైనా మాట్లాడడానికి తహతహలాడిపోతాడు!"

"మీరేదో మితభాషులనుకున్నాను. బలే మాట్లాడతారే!" అంది జలంధర నవ్వుతూ.

"మీ అంత కాదులెండి!" సిగ్గుపడిపోయాడు చైతన్య.

"మీరు మాట్లాడుకొంటూ వుండండి." లోపలకి వెళ్ళిపోయాడు చందూ.

సాయంకాలపు చల్లగాలి డాబామీద నిలబడ్డ ఇద్దరి మనసుల్లో వింతవింత భావాలను పుట్టిస్తున్నాయి.

జలంధర సమక్షంలో వుంటే జన్మతరించిపోయినట్లు, బ్రతుక్కొక సార్థకత ఏర్పడినట్లు అనిపించింది చైతన్యకు.

"ఏ కాలేజీలో చదువుతున్నారు?" అడిగాడు.

"వనితా మహావిద్యాలయంలో!"

ఆమె దగ్గరికి వస్తుంటే అతని హృదయం ఆనందంతో, భయంతో తొణకిసలాడింది. ఉన్నతమైన ఆమె ఎద నడుస్తూంటే లయబద్ధంగా ఊగుతోంది. ఆమె అందానికి హారతి పట్టాడు. తన భార్యగా చేసుకొన్నాడు. ఏనాడూ ఆమె ఆనందానికి, అడ్డురాలేదు. అయినా ఆమె ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. ఆమె నిర్ణయం వెనక ఉన్న కారణాలు ఏమిటి?

"అయితే మీకు మిసెస్ వకుళ లెక్చరర్ తెలుసనుకుంటాను!"

"ఆమె మీకెలా తెలుసు?"

"ఆమె మా వదిన!" అని చైతన్య చెప్పేసరికి జలంధర అదిరిపోయింది. "అమ్మబాబోయ్! ఆమె మీ వదినగారా?" అంది భయపడినట్లు.

"ఏం? అలా భయపడిపోయారు?" ఆశ్చర్యంగా అన్నాడు చైతన్య.

"అమ్మో! ఆవిడంటే నాకు ఒక్కదానికే కాదు, కాలేజీలో ప్రతి స్టూడెంట్‌కీ భయం!" అంది.

నవ్వుకున్నాడు చైతన్య. వకుళ వదిన ఇంట్లో సౌమ్యంగా వున్నా కాలేజీలో మాత్రం విద్యార్థులకి సింహస్వప్నమే!

"నా పేరు చెప్పి, నా ఫ్రెండువని చెప్పండి! మా వదిన ఏమీ అనదు!" చైతన్య నవ్వాడు.


"మీరంటే ఆవిడకు భయమేమిటి?" కొంటెగా చూసింది. "నేను చెప్తాను మీరే చూడండి!" అని చైతన్య అంటే "పెద్ద బడాయి!" అంటూ ఇంట్లోకి పారిపోయింది జలంధర. ఆమె పరుగెత్తుతుంటే అలాగే చూస్తుండిపోయాడు చైతన్య.

★ ★ ★

"నేనంటే నీకు ప్రేమేనా?" పాలగ్లాసుతో వచ్చిన జలంధరను దగ్గరకు తీసుకుంటూ అడిగాడు చైతన్య.

"ప్రేమ లేకుంటే పాలగ్లాసుతో ఇంత దూరం రాగలుగుతానా?" ఆరాధన నిండిన చైతన్య చూపుల్లో చూపులు నిలిపింది జలంధర. ఎంత చిత్రంగా జరిగిపోయింది తన పెళ్ళి? రెండేళ్ళుగా కొనసాగిన ప్రేమ పెళ్ళితో ముడిపడింది.

సమయం దొరికితే చాలు రమ్మని ఫోన్ చేసేది. ఆలస్యమయితే అలిగేది. అందమైన వాళ్ళు అలిగినా అందాన్ని పెంచుకుంటారేగాని తగ్గిపోరు అన్నట్లు మరింత అందంగా బుంగమూతి పెడితే చైతన్య చటుక్కున ఆ బుగ్గమీద ముద్దుపెడితే...! ఆ ముద్దు ముద్దర హృదయంలో పదిల పరుచుకుంటూ చైతన్య ఒడిలో వాలిపోయి ప్రేమలోకానికి చేరిపోయేది.



లారా కాలిన్స్ కథ "మీట్ అగైన్" ఆధారంగా

# జలంధర మొగుడు

బూర్గుల శ్రీనాధశర్మ

వాలు చూపుల వలపుబోడి, తుమ్మెదలను సైతం ఆకర్షించే అధరాల విరుపులతో, మతులు పోగొట్టే మన్మథ తూణీరాలను వదులుతూ చైతన్యను ఊపిరి ఆడనిచ్చేది కాదు. తన అందంతో అతణ్ణి మత్తెక్కించేది. తన కుచాల మధ్య అతడి తలను ఇరికించుకొని అతణ్ణి అల్లరిపెట్టేది. తన బాహువుల్లో చేర్చుకొని ఎదలోయల మెత్తనైన స్పర్శానుభూతిని అందించేది. సన్నటి తన నడుముకు చేర్చుకుని అతణ్ణి ఉక్కిరి బిక్కిరి చేసేది. చిన్న పిల్లాడిలా అతణ్ణి తన జఘనద్వయం మీద పడుకోబెట్టుకుని లాలించేది!

"ఏమిటో అంత దీర్ఘాలోచన!"

జలంధర మాటలకి ఈ లోకంలోకి వచ్చాడు చైతన్య. తడబాటును కప్పిపుచ్చుకుంటూ.

"నీ గురించే!" అన్నాడు నవ్వుతూ.

"ఎదురుగా వున్నా కూడా ఆలోచన చేయాలా?"

"మరేం చేయమంటావ్?"

అతడి చిలిపి ప్రశ్నకి సిగ్గుపడిపోతూ జలంధర,

"ఛీ! పొండి!"

"ఎక్కడికి వెళ్ళిపొమ్మంటావ్?"

"నాకు తెలియదు!"

"మరి నాకు తెలుసేమిటి?"

"అబ్బా! మీ మాటలతో నన్ను చంపకండి!"

"అప్పుడు నీవు నన్ను మాటలతో చంపేదానివి, పెళ్ళి కాగానే మిత భాషిణివై పోయావేమిటి?" అలవోకగా జలంధర నడుంపై చేయివేసి తనకేసి హత్తుకున్నాడు చైతన్య.


"అదంతా మీ..." అంటూ అతడి నడుం మట్టేసింది.

★ ★ ★

ఈ ఎనిమిదేళ్ళలో జలంధర బాగా మారిపోయింది. తనంటే చిరాకు పరాకుగా వుంటోంది. తానేమైనా తప్పుచేశానా? మధనపడిపోయాడు చైతన్య తనలో తాను. తనకు తెలిసినంత వరకు జలంధరకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాడు. ఆమె ఇష్టాలను తానెప్పుడూ కాదనలేదు. మరి తానంటే ఎందుకు అసహ్యం పెంచుకుంటోంది? తనకు దూరదూరంగా ఎందుకుంటోంది?

చదవడం మాని జలంధర వెళ్ళిపోయాక చాలా సేపటిదాకా ఆమె ఆలోచనల్లో మునిగిపోయాడు చైతన్య.

అక్కడ పార్టీలో జలంధర మరో రకం ఆలోచనల్లో కొట్టుమిట్టాడుతోంది. సిటీలో ఖరీదైన హోటళ్ళలో అదొకటి. మేరీ తన మ్యారేజీ డే పార్టీ అరేంజ్ చేసింది. ఎంతో మంది వస్తారనుకున్న జలంధర అక్కడ మేరీ, ఆమె స్నేహితురాలు దివ్యాజోషి ఇద్దరినీ చూసి ఆశ్చర్యపోయింది.




"ఏమిటే ఆశ్చర్యంగా చూస్తున్నావ్?" అడిగింది మేరీ.

"పార్టీ అంటే చాలా మంది వస్తారనుకున్నానే!"

జలంధర మాటలకి పెద్దగా నవ్వింది మేరీ

ఓస్ నీ తెలివి తెల్లారిపోను! ఇది కాన్ఫిడెన్షియల్ పార్టీ! తాగాలని బుద్ధి పుట్టింది. మిమ్మల్ని ఇద్దర్నీ పిలిచాను. తాగడానికని చెబితే ఎలాగూ రావని మ్యారేజీ డే అని చెప్పాను కూర్చో! అంటూ చేయిలాగి తన పక్కనే కూర్చోబెట్టుకుంది జలంధరను. అప్పటికే మేరీ ఓ రౌండు పూర్తి చేసినట్లుంది టేబిల్ మీద ఓపెన్ చేసిన సీసా, గ్లాసులు చూసి.

బలవంతంగా మేరీ గ్లాసు అందించింది జలంధరకు. వద్దని వారిస్తున్నా వినలేదు. జలంధర అతి ప్రయాసతో గ్లాసు ఖాళీ చేసింది. కడుపు తిప్పినట్లయింది. గొంతు మండిపోయింది. అయిదు నిమిషాల తర్వాత కళ్ళముందు వింత వింత దృశ్యాలు కనబడసాగాయి. తనకు తెలియకుండానే మరో పెగ్గు, మరో పెగ్గు ఖాళీచేసింది. ఆ రాత్రి తాను ఎక్కడికి వెళ్ళిందో తెలియదు.



## రూల్స్

లాయర్: అదేంటి మిస్టర్ పెళ్ళికాక మునుపే విడాకులు గురించి డీటెయిల్స్ అడుగుతున్నావ్ కారణం?
విశ్వం: కొన్ని రూల్స్ ముందే తెలుసుకొంటే బావుంటుందని సార్.

డా: వేసారపు మాధవయ్య

మర్నాడు నిద్ర లేచేసరికి, శరీరమంతా నొప్పులు, కళ్ళల్లో మంటలు రేగాయి. గత రాత్రి సంఘటన గుర్తొచ్చింది. చైతన్యకు తెలియకుండా తానిలా చేసినందుకు బాధపడింది. చైతన్యకు తెలిస్తే? ఇప్పటికే తానొక తప్పు పనిచేసింది. ఇప్పుడు మరొకటి. మొదటిది శారీరకంగా చంపేసింది. ఇది నైతికంగా తనను పతనం చేసింది. ఎలా చైతన్యకు మొహం చూపాలి? ఆ రోజంతా మధనపడింది. ఎంత ఆలోచించినా చైతన్యను తాను అడుగడుగునా మోసం చేస్తున్నానన్న భావన కత్తిలా హృదయాన్ని కోస్తోంది. ఏనాడూ తనని పల్లెత్తు మాట అనని చైతన్య ఇంకెంత కాలం తాను మోసం చేస్తుంది. ఇంటికి వెళ్ళడానికి భయమేసింది. బాగా ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చి మేరీ ఇంట్లోంచి బయటకు వచ్చింది!

★ ★ ★

"ఏమిటిది జలంధరా? నీవు ఆత్మహత్య చేసుకోవడమేమిటి?"

"ఏమండీ! నన్ను వదిలిపెట్టండి. నన్ను చచ్చిపోనివ్వండి!" అంటూ పెద్దగా ఏడ్చేసింది జలంధర.

"ఛ! ఛ! చిన్నపిల్లలా ఏడవకు! చూడు జనం మనల్నే చూస్తున్నారు నీవు చేసింది తప్పేమీ కాదు. నేను నీకంటూ ఏ సుఖాన్నీ ఇవ్వలేకపోయాను. నీవు దాన్ని వెదుక్కున్నపుడు దానికి నేను అడ్డురాను. మనం కలసి బ్రతుకుదాం. నీ ఆనందం, నీ సంతోషం కోసం నేను ఏం కావాలన్నా ఇస్తాను. కాని నన్ను, పిల్లల్ని వదిలి మాత్రం వెళ్ళిపోకు జలంధరా!" అంటూ కౌగిట్లో చేర్చుకున్నాడు చైతన్య.

"మీరు మనిషి కాదు దేవుడు!" ఇంకా ఏడుస్తూనే వుంది జలంధర.

"దేవుళ్ళు ఇలా వుండరు జలంధరా నేను మనిషినే! మామూలు మనిషినే! నీ మొగుణ్ణి, కామా?" చైతన్య మాటలకి.

"మీరు నిజంగా దేవుడే? ఆ రూపంలోని నా మొగుడు!" అంది కళ్ళు తుడుచుకుంటూ.